# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 7 - ఆగస్టు - 2025 : పేజీలు 8


## ఎంపి నిధులు 10 కోట్లకు పెంచాలి, జీఎస్టీ మినహాయించాలి

**లోక్‌సభలో ఎంపి అంబికా డిమాండ్**



**అనంతపురం ఆగస్టు 6 మనంన్యూస్ :** పార్లమెంట్ పరిధిలో అభి వృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం కేటా యిస్తున్న ఎంపి నిధులను 10 కోట్లకు పెంచాలని, అలాగే అభివృద్ధి పనులకు జీఎస్టీని మినహాయింపు ఇవ్వాలని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారా యణ లోక్ సభలో డిమాండ్ చేశాడు. బుధవారం ఆయన లోక్ సభలో మాట్లాడుతూ 377 నిబంధనల కింద పార్లమెంటు పరిధిలో స్థానిక అభివృద్ధి పథకం కింద కేటాయించే ఎంపి నిధులు 2011 సంవత్సరం నుండి ఒకే లాగా ఉన్నాయని,

మిగతా 2లో

## సిఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం దక్కింటే...

○ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వీడిపోయేదికాదు

○ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరా రెడ్డి సంచల వ్యాఖ్యలు



**మడకశిర,ఆగస్టు 06,మనంన్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డిమరణించిన తర్వాత తన యుడు, కడప ఎంపి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి

మిగతా 2లో

## ‘హైదరాబాద్ స్కూల్’లో ఘనంగా విద్యార్థుల ప్రమాణ స్వీకారోత్సవం

✦ హెడ్ బాయ్ పి.రాజ్ కుమార్, హెడ్ గర్ల్ పి.జ్ఞాన మహిత, డిప్యూటీ హెడ్ బాయ్ బి.కౌశిక్, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా కె.అక్షయ ఎన్నిక ✦ ఘనంగా పదవి బాధ్యతల స్వీకరణ

అనంతపురం నగరానికి అత్యంత సమీపంలో గార్లదిన్నె పట్టణానికి సమీపంలో లోలూరు క్రాస్ వద్ద టయోటా షోరూంకి ఎదురుగా ఉన్న ‘హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్’ యాజమాన్యం బుధవారం ఇన్వెస్టిట్యూర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెడ్ బాయ్ గా పి.రాజ్ కుమార్, హెడ్ గర్ల్‌గా పి.జ్ఞాన మహిత, డిప్యూటీ హెడ్ బాయ్‌గా బి.కౌశిక్, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా కె.అక్షయ ఎన్నికయ్యారు. ఎన్నికైన విజేతల చేత పాఠశాల ఆవరణలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలను అప్పగించారు. స్కూల్లో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి, కొత్త పదవులను అప్పగించడం సాంప్రదాయంగా వస్తున్న ఒక మంచి విధానం అని హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జీ.ఎం రామసుబ్బారెడ్డి, సీ.ఈ.ఓ ప్రతాపరెడ్డి, ఏ.జీ.ఎం. శంకరనారాయణ, ప్రిన్సిపాల్ ఈశ్వర్ తెలిపారు.




మిగతా 8లో

## నేడు పండమేరు పాత బ్రిడ్జి ప్రారంభం

➲ 85 లక్షలతో మరమత్తు పనులు ➲ ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు,ఆగస్టు 6, మనంన్యూస్:** అనంతపురం టీవీ టవర్ క్రికెట్ స్టేడియం దగ్గర ఉన్న పండమేరు బ్రిడ్జిపై నేటి నుంచి పునః ప్రారంభం కానున్నాయి. గత ఏడాది అక్టోబర్ మాసంలో భారీ వర్షాలు కురవడం వల్ల.. వంకలో భారీగా నీరు ప్రవహించింది. బ్రిడ్జిని తాకుతూ నీరు రావడంతో బేరింగులు దెబ్బతిన్నాయి. అప్పట్లో

మిగతా 2లో

## ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

**అనంతపురం, కలెక్టరేట్ ఆగస్టు 6 మనం న్యూస్ :** పంచాయితీ మరియు మునిసి పాలిటీ పరిధిలో ఉన్న నీటి వనరుల ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల మేరకు అట్టివారిపై నోటీసులు జారీ చేసి తొలగించే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓ మలోలా సంబంధిత శాఖఅధికారు లను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి నిఘా కమిటీ (వాచ్ డాగ్ కమిటీ) సమావేశాన్ని డిఆర్‌ఓ నిర్వహించిపలు ఆదేశాలుసూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2లో



## నేనే రాజు నేనే మంత్రి నేను చెప్పిందే శాసనం






మిగతా 3లో

## దేనికి ‘టేక్’ లోడు భూమి..!

- ఎవరి కోసం భూ సేకరణ?
- అసైన్డ్ వయా ఏపీఐఐసీ టు..?
- ఇక్కడే భూ సేకరణ ఎందుకు?
- నిజంగా పరిశ్రమలు వస్తాయా?
- అధికారుల మౌనం వెనుక కారణమేంటి?
- పెద్దల తా'పాత్ర'యం దేనికి?
- టేకులోడులో అంతా లోగుట్టే..!

**అనంతపురం ఆగస్ట 6, మనంబ్యూరో :** సత్యసాయి జిల్లా పరిధిలోని చిలమత్తూరు మండలం టేకులోడు రెవెన్యూ గ్రామ పరిధిలో భూ సేకరణ హాట్ టాపిక్ గా మారుతోంది. భూ సేకరణ కార్యక్రమం జెట్ స్పీడ్ గా జరుగుతోంది. ప్రభుత్వ ఆధ్వ ర్యంలో జరుగుతున్నా.. అధికారుల పాత్ర కంటే ‘పెద్దల’ పాత్ర ఎక్కువగా కనబడు తోంది. మరోవైపు అధికారుల్లో మౌనంతో పాటుఆందోళనకనబడుతోంది. లోగుట్టుగా అంతా చకచకగా జరిగిపోతోంది. ఎందు కింత దాపరికం? నిజంగా పరిశ్రమల కోసమేనా? స్థానికులకూ, భూమి ఇచ్చిన వారికీ న్యాయం జరుగుతుందా? ఇక్కడే భూ సేకరణ ఎందుకు? ఔత్సాహిక పెట్టు బడులదారులతో ఎమ్ ఓ యూ జరి గిందా? టేకులోడు భూ సేకరణ మర్మం.. త్వరలో “మనం” విశ్లేషణాత్మక కథనం...

## గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ



➦ ఇంచార్జి ఈరలక్కప్ప

**గుడిబండ,ఆగస్టు 06, మనంన్యూస్:** గుడిబండ మండలం, పంచా యతీ కేంద్రాలు అయిన మందల పల్లి,జమ్ముల బండ గ్రామాలలో బుధవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమా లను ఘనంగా నిర్వహించినట్లు మడకశిర వైసీపీ ఇంచార్జి ఈరలక్కప్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ ఆర్సీపీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళురు మధుమతి రెడ్డి హాజరయ్యారు. గుడిబండ వైసీపీ మండల కన్వీనర్ డిఎల్ యంజేరగౌడ అధ్యక్షతన జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఇంచార్జి మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి, వైఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్ర మానికి అన్నివర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ఎన్నికల్లో చంద్ర బాబు ప్రజలకు ఇచ్చిన హామీలకు తిలోక దాలిచ్చి, ప్రభుత్వ పాలన గాలికి వదిలేసి రెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేస్తూ వైసీపీ ప్రజాప్రతి నిధులు, ముఖ్య నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ

మిగతా 2లో



# ఎంపి నిధులు 10 కోట్లకు పెంచాలి, జీఎస్టీ మినహాయించాలి

ప్రస్తుతం ఈ రోజుల్లో ద్రవ్యోల్బణం, నిర్మాణ వ్యయాల పెరుగుదల, ప్రజా అవసరాల పెరుగుదలతో నిధులు సరిపడడం లేదని, అనంతపురం జిల్లా లాంటి విస్తృత గ్రామీణ నియోజకవర్గాలలో త్రాగునీటి కొరత, రహదారుల కొరత, అభివృద్ధిలేమి వంటి సమస్యలు పెరుగుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులు కనీస ప్రాథమిక అవసరాలకు సరిపడడం లేదన్నారు. అలాగే ఎంపీ నిధులతో చేపట్టె అభివృద్ధి పనులపై జిఎస్టి మినహాయింపు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఇస్తున్న జీఎస్టీ మినహాయింపును, ఎంపీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరాడు. ఎంపి నిధుల కింద ప్రతి ఎంపీకి అభివృద్ధి నిధుల కింద కనీసం 10 కోట్ల రూపాయలు కేటాయించాలని, జిఎస్టి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని, సంబంధిత శాఖల మంత్రిని డిమాండ్ చేశాడు. ఈ చర్యల ద్వారా రాయలసీమ లాంటి వెనుకబడిన ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, వెనకబడిన ప్రాంతాలలో గ్రామీణ అభివృద్ధికి బలమైన తోడ్పాటు అవుతుందని తన అభిప్రాయాన్ని ఎంపి వ్యక్తం చేశాడు.

# సిఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం దక్కింటే...

ముఖ్యమంత్రిగా అవకాశం దక్కి ఉంటే మాత్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీడిపోయేది కాదని మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు రఘువీరా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. సోషల్ మీడియా వేదికగా అయన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణ వార్త తెలిసాక పెద్దాయన క్యాబినెట్ మంత్రులు అందరు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిఎం కావాలని స్వచ్ఛందంగా సంతకం చేయడం జరిగిందని ఈ విషయం జగన్మోహన్ రెడ్డి కి ఏ మాత్రం తెలియదన్నారు.ఆనాడు జగన్మోహన్ రెడ్డికి సిఎం బాధ్యతలు చేపట్టి ఉంటే ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్టం వీడిపోయేది కాదన్నారు.దివంగత మహానేత,అపారభగీరథుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్టం నకు జరగరాని నష్టం జరిగిందని రఘువీరారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంకావడం విశేషం.

# నేడు పండమేరు పాత బ్రిడ్జి ప్రారంభం

ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ బ్రిడ్జిని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. దీంతో పక్కనే ఉన్న కొత్త బ్రిడ్జిపై వన్ వే లో రాకపోకులకు అంతరాయం లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. పాత వంతెన మరమ్మతుల కోసం కోటి రూపాయలు అంచనాతో ప్రతిపాదనలను కేంద్ర రవాణా మరియు రహదారుల శాఖ వారికి అధికారులు 85 లక్షల వ్యయంతో ఆరు నెలల కాలపరిమితిలోగా పాత వంతెన పనులను పునరుద్ధరించాలన్నారు. ఎన్.హెచ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో కేవలం మూడు నెలల కాల పరిమితిలోనే పూర్తి చేసేలా ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యవేక్షించారు.ఎమ్మెల్యే పరిటాల సునీత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ నేపథ్యంలో గురువారం నుంచి పాత బ్రిడ్జిపై రాకపోకలు పునః ప్రారంభం కానున్నాయి. ఇన్ని రోజులు ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలిగిందని.. అయితే బ్రిడ్జి భద్రత దృష్ట్యానే రాకపోకలు ఆపినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇక నుంచి యధావిధిగా రాకపోకలు కొనసాగుతాయని ఆమె ప్రజలకు తెలిపారు.

# గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

జైల్లో పెట్టించడమే ద్యేయంగా చంద్రబాబు,లోకేష్ లు పనిచేస్తున్నారన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రజల్లో రోజు రోజుకు పెరుగుతు న్న ఆదరణను చూసి తండ్రి,కొడుకులకు నిద్రపట్టడం లేదన్నారు.వైసీపీ శ్రేణులకు ఎన్ని ఇబ్బందులు పెట్టినను భయపడే ప్రసక్తే లేదని,వైసీపీ శ్రేణులకు జగనన్న అన్ని విధాలుగాఅండగా ఉంటారని అయన గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండలప్రధాన కార్యదర్శి జమ్ములబండ పాండురంగప్ప,మందలపల్లి సర్పంచ్ అశ్వర్థ,జడ్పీటీవీభూతరాజు,ఇతరసర్పంచులు,మండలంలోనిప్రజా ప్రతినిధులు,పార్టీశ్రేణులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.



# ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

డిఆర్ఓ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, నీటి వనరులు మరియు ట్యాంక్ బెడ్స్‌లో ఉన్న ఆక్రమణలను అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమన్వయంతో ఒక బృందంగా క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ ఉన్న వాస్తవ స్థితిగతులను పరిశీలన చేసి ఆక్రమణ లను గుర్తించి వాటిని తొలగించాలని, నీరు సాఫీగావెళ్లేందుకుఅవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.386 ప్రకారం ఇంతకుముందు ఎన్ని చెరువులు, నీటి వనరులు ఆక్రమిం చారు, వాటిలో ఎన్ని ఆక్రమణలు తొలగిం చారు, తదితరఅంశాలకు సంబంధించి ఈ సందర్భంగా సమీక్షించారు. వచ్చే సమావేశంలో ఈ అంశాలలో పురోగతిని సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారితెలిపారు. ఆక్రమణలను గుర్తించి వాటిని వారంలోగా తొలగించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్సీ విశ్వనాథరెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పంచాయతీరాజ్, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం

- పయ్యావుల సీనప్ప ఆదేశాలతో 3000 ఆర్థిక సహాయం

- టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున




**బెలుగుప్ప ఆగస్టు 6 మనంన్యూస్ :** గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న వల్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి సంబంధించిన లచ్చిమెరి మల్లేష్ కు సంబంధించిన ఇల్లు కూలిపోవడం జరిగింది. దీంతో స్పందించిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున మరియు జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య లు స్పందించి వారికి 3 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అదేవిధంగా అక్కడికే హౌసింగ్ ఏఈ పంచాయతీరాజ్ సెక్రెటరీ లను పిలిచి వారికి కొత్తగా హౌసింగ్ మంజూరు చేయాలని వారు తెలియజేయడం జరిగింది. పయ్యావుల సీనప్ప ఆదేశాల మేరకు తాము ఈ సహకారాలు అందిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# గ్రామీణ తపాలా బీమా పాలసీలను సేకరించండి : మీ బంగారు భవిష్యత్తు కాపాడుకోండి

- తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ పొందండి - పోస్టల్ ఇన్స్పెక్టర్ జిలాన్ భాష

**అగళి ఆగస్టు 6 మనంన్యూస్:** అగళి మండల కేంద్రం నందు స్థానిక తపాల కార్యాలయం నందు తపాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసారు.తపాల ఉద్యోగస్తులు కలిసికట్టుగా పనిచేసే తపాలా సేవ అభివృద్ధికి పాటుపడాలని తగిన సూచనలు తెలుపుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి ప్రతి ఒక్క గ్రామ పౌరునికి మహిళలకు 18 ఏళ్ల నుండి 50 సంవత్సరాలు వరకు గ్రామీణ తపాలా జీవిత పాలసీలను సేకరించాలని గ్రామీణ ప్రజలకు తెలియజేశారు.మండల వ్యాప్తంగా తపాలా కార్యాలయాలు దాదాపుగా 10 కార్యాలయాలు ఉన్నాయి. దాదాపుగా 20 మంది గ్రామీణ తపాలు ఉద్యోగస్తులు పనిచేస్తున్నారు,గ్రామీణ ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలందిస్తూ కాగితం ఉత్తర పట్వాడ అనేక రకాలైన ఖాతాలను తెరవడంలో గ్రామీణ తపాలా ఉద్యోగస్తులు ఎంత చురుకుగా పాల్గొంటూ గ్రామస్థాయిలో పట్టణ స్థాయిలో తల్లికి వందనం అన్నదాత సుఖీభవ మొదలగు అనేక ప్రభుత్వం సంక్షేమాలకు సంబంధించిన నగదును నేరుగా పోస్ట్ ఆఫీస్ ఖాతాలో జమ చేయడంతో రైతన్నలకు ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. అలానే ఐపిపిబి ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతోందని తెలియజేశారు. అలాగే తపాలా కార్యాలయంలో కేవలం రూ749 చెల్లిస్తే గ్యాప్ పాలసీ అనే పాలసీని తీసుకోవడంతో ప్రమాదవశాత్తు మరణిస్తే నామినీకి ఇంటి యాజమాని చనిపోతే అతనికి కుటుంబం పోషణకు 15 లక్షలు తపాలా కార్యాలయం అందజేస్తుందని తెలియజేశారు.కావున గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి యువకులు మహిళలు అన్ని రంగాల ఉద్యోగస్తులు ప్రైవేటు ఉద్యోగస్తులు రైతన్నలు ఎక్కువమంది త్వరపడి



గ్రామీణ తపాల జీవిత భీమాన్ని సేకరించాలని గ్రామీణ తపాలా జీవిత బీమాలో తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్అందజేస్తున్నది ఏదైనా ఉందంటే అది ఒక్క తపాలా కార్యాలయం మాత్రమే అని పోస్టల్ ఇన్స్పెక్టర్ జిలాన్ భాష తెలిపారు. అలానే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నివసించు గ్రామ ప్రజలు ఆర్డి, ఎస్బి, సుకన్య సమృద్ధి , ఐపిపిబి ఖాతాలు తెరుచుకొని మీ ఖాతాలో ప్రజలు పొదుపు చేసుకోవాల్సిందిగా ఇన్స్పెక్టర్ జిలాన్ భాష తెలిపారు. మండల కేంద్రం నందు స్థానిక బస్టాండ్ ఆవరణంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి బ్యానర్లు పట్టుకొని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ తపాల జీవిత భీమాన్ని సేకరించండి మీ బంగారు భవిష్యత్తును కాపాడుకోండి అని నినాదాలతో గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొంటూ తెలిపారు ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ జిలాన్ భాష, స్థానిక ఎస్ పి ఎం ఉమేష్ నాయక్ గ్రామీణ తపాలా ఉద్యోగులు వీరభద్ర, హనుమంతరాయ, కృష్ణప్ప,మనోహర్‌రాజ్,ఆంజనేయులు,రాజారావు,నాగరాజ్, చంద్రిక, జయంత్,మంజునాథ్,చరణ్‌కుమార్,దిలీప్ కుమార్, ఉదయ్ కుమార్, వాసుదేవప్ప, నందీష్, నాగరాజ్, రాము, గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు

# ఏపీయూడబ్ల్యూజే మండల పాత్రికేయుల నూతన కమిటీకి అధ్యక్షులకు , కమిటీ సభ్యులకు ఘనంగా సన్మానం

మండల అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డిని సన్మానించిన పాత్రికేయులు- పాత్రికేయులుకు కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్షులు ధర్మారెడ్డి



**అమడగూరు, ఆగస్టు0 6 మనంన్యూస్ :** ఏపీయూడబ్ల్యూజే అమడగూరు మండల పాత్రికేయుల నూతన కమిటీకి ఎన్నికైన మండల అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి నీ కమిటీ సభ్యులను బుధవారం స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపం ఆవరణంలో అధ్యక్షులు ధర్మారెడ్డిని , కమిటీ సభ్యులను పూల మాలలు వేసి దుశ్యాలవతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానకర్త నూతన అధ్యక్షులు గుమ్మల ధర్మ రెడ్డి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో మూడోసారి వరుసగా అధ్యక్షులుగా ఎన్నుకున్న మండల పాత్రికేయలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల పాత్రికేయుల సంఘం అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ దినపత్రికలలో పని చేస్తున్న పాత్రికేయుల సమస్యలపై ఎప్పటికప్పుడు గత 20 సంవత్సరాలుగా ఎంతో కృషి చేశానన్నారు.మండలంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఇళ్ల పట్టాలు, పక్కా ఇల్లు మంజూరు, ఉచిత విద్య, ఆరోగ్య బీమా, పెన్షన్ తదితర సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పాత్రికేయల సమస్యలను తీర్చేందుకు గట్టిగా కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో పాత్రికేయల న్యాయమైన సమస్యలపై ఆమరణ నిరాహార దీక్షకు ప్రాణాలు తెగించైనా వెనుకాడబోనుఅన్నారు.నా మీద నమ్మకంతో మూడోసారి మండల అధ్యక్షునిగా ఎంపిక చేసిన మండల పాత్రికేయ సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుమ్మాల ధర్మా రెడ్డి, మంజులరమణఉపాధ్యక్షులు,గొందిపల్లినరసింహులుప్రధానకార్యదర్శి, మంజుల శివరామ్ ట్రెజరర్, బండి రామకృష్ణ గౌరవ అధ్యక్షులు,డాక్టర్ లక్ష్మినారా యణ గౌరవ సలహాదారులు, ఏ శ్రీనివాసులు, వేణుగోపాల్, నామల నాగరాజు సహాయ కార్యదర్శి, నామాల రామాంజనేయులు కార్యవర్గ సభ్యులు, రామాంజనేయులు చిరు ఉపాధ్యక్షులు, రవీంద్ర నాయక్ గౌరవ సలహాదారు, తోళ్ల నాగభూషణ, సభ్యులు మరో ఐదు మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# నేనే రాజు నేనే మంత్రి నేను చెప్పిందే శాసనం

- కూడేరు ఆరోగ్య ఉప కేంద్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం మాటతీరు
- 60 రోజులుగా ఫీల్డ్ విజిట్‌కి వెళ్ళని వైనం
- మీడియా ఎదుటి తనకు ఆరోగ్యం బాగోలేదని ముక్కు క్కు సూటిగా సమాధానం
- ఏఎన్ఎంలపై హెల్త్ సూపర్వైజర్ల పర్యవేక్షణ కరువు




**కూడేరు ఆగస్టు 6 (మనంన్యూస్):** మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఒక ఏఎన్ఎం అన్ని తానే తాను చెప్పిందే వేదం తన మాటే వినాలి అన్న రీతిలో ఆశ వర్కర్ల ఫీల్డ్ విజిట్ కు అంతరాయం కలిగిస్తూ తను చేయాల్సిన పనిని కూడా ఆశ వర్కర్లతో చేయిస్తూ ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 60 రోజులు తమ పరిధిలోని కాలనీ నివాసముంటున్న కుటుంబాల యొక్క అనారోగ్యం బారిన పడినటువంటి రోగులను పర్యవేక్షించడం కరువైంది పూర్తి వివరాల్లోకి వెళితే కుడేరు పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రం నందు ఏఎన్ఎంగా గత ఐదు సంవత్సరములుగా ఇక్కడ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు కాకపోతే గత కొంతకాలంగా ఆమె కాలనీలోనిఅనారోగ్యంబారినపడినటువంటి కుటుంబాలను కలిసి వారి యొక్క వ్యాధికి మందులు ఇవ్వాల్సి ఉంటుంది అందులో భాగంగా ఆమె క్రింద ఇద్దరు ఆశ వర్కర్లు కూడా పని చేస్తుంటారు కాకపోతే 60 రోజులుగా ఆశ వర్కర్లను ఫీల్డ్ వర్క్ వెళ్లకుండా తను చేయవలసిన పనిని కూడా ఆరోగ్యపకేంద్రం నందు ఆశ వర్కర్లతో చేయిస్తూ తన మాటే వినాలి. తను చెప్పింది చేయాలి అన్న రీతిలో ప్రవర్తి స్తున్నారు కాలనీలోని కుటుంబాలు తమ కాలనీ లోకే ఆశా వర్కర్లు కానీ ఏఎన్ఎంలు గాని అసలు రావడంలేదని మాకు మందులు కూడా సరఫరా చేయడం లేదని మనం న్యూస్ కు మొబైల్ ద్వారా సమాచారం అందించారు సమాచారం అందిన వెంటనే మనం న్యూస్ ఈరోజు ఉదయం పలు కాలనీలను సందర్శిం చింది ఇందులో భాగంగా ఎలిమెంటరీ స్కూల్లో పిల్లలకు వ్యాక్సినేషన్ ఇస్తున్న ఏఎన్ఎం చంద్రకల మీడియా వివరణ కోరింది ఇందులో భాగంగా తనకు ఆరోగ్యం బాగాలేదని కాళ్లకు ఆపరేషన్ జరిగిందని అందువల్ల తనకు ఆరోగ్యం బాగాలేదని ఈ కారణంతోనే తను ఫీల్డ్‌కు వెళ్లలేకపోయానని మీడియాకు ముక్కుసూటిగా సమాధానం ఇచ్చారు కాకపోతే మీడియా ఎదుటే ఆశా వర్కర్లను మీరు ఎందుకుఫీల్డ్‌కు వెళ్లలేదని ప్రశ్నించడం గమనార్హం. ఇదే విషయమై మీడియా ఆశా వర్కర్లను వివరణ కోరగా తాము ఫీల్డ్ కు వెళ్తామని చెప్పిన ఇక్కడ డేటా అప్లోడ్ చేస్తే అని చెప్తున్నారని వారు సమాధానంచెప్పారు. 60రోజులుగాఒక ఏఎన్ఎం ఇద్దరు ఆశ వర్కర్లు కనీసం తమ పరిధిలో ఉన్న టువంటి కాలనీలకు కూడా ఫీల్డ్ విజిట్ చేయ కుండా అనారోగ్యం బారిన పడిన రోగులకు మం దులు కూడా ఇవ్వకపోవడం అత్యంత దారుణం ఇలాంటి సంఘటన గత 60 రోజులుగా జరుగు తున్న ఇక్కడ ఉన్నటువంటి హెల్త్ సూపర్వైజర్లు కనీస పర్యవేక్షణ లేకపోవడం మరింత దారుణం కనీసం ఇప్పటికైనా ఏఎన్ఎంలకు కౌన్సిలింగ్ ఇచ్చి ఆశా వర్కర్ల సమన్వయంతో ఫీల్ విధికి వెళ్లి అనారోగ్యం పైనరోగులకువాక్సినేషన్లుమందులుఇప్పటి నుంచైనాసక్రమంగాడేటాసేకరించికాలనీలోప్రజలకు అందుబాటులోఉండాలనిప్రజలు కోరుకుంటున్నారు






## శిథిలావస్థకు చేరిన మధూడి పశువైద్యశాల భవనం

- బిక్కుబిక్కుమంటూ పశువులకు చికిత్స చేస్తున్న జెవిఓ వెంకటేశ్
- భవనం లోపలికి వెళ్లడానికి జంకుతున్న ప్రజలు
- వరండాలోనే మందులు అందిస్తున్న జేవివో వెంకటేష్



**అగళి,ఆగస్టు 06 మనంన్యూస్ :** మండల పరిధిలోని మదూడి పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరడంతో అందులో విధులు నిర్వహిస్తున్న జెవివో వెంకటేష్ పశువులకు చికిత్స నిమిత్తం వస్తున్న ప్రజలు బిక్కు బిక్కు మంటూ భయాందోళనకు గురవుతున్నారు.వైద్యశాల భవనం పైకప్పు పూర్తిగా పెచ్చులూడి శిథిలావస్థకు చేరడంతో ప్రజలు సైతం భవనం లోపలికి వెళ్లడానికి వెనుకంజ వేస్తున్నారు. సంవత్సరాలుగా ఆరుబయటే పశువులకు వైద్య చికిత్సలు అందించడమే కాక బయట వరండాలోనే మందులు కూడా అందిస్తున్నారు.దీనికితోడు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి భవనం లోపల బయట వరండా మొత్తం తడుస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.ప్రతినిత్యం వందలాది పశువులను చికిత్స కోసం ప్రజలు తీసుకొస్తారన్నారు. పశు వైద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నప్పటికీ ఇలాంటి భవనాలు మరమ్మతులు చేయడంలో మరింత శ్రద్ధ కనబరిచి భవనాలు కూలి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు



## బిడ్డకు తల్లి ముర్రుపాలు త్రాగించాలి : బిడ్డ ఎదుగుదలకు శ్రీరామరక్షగా వుంటుంది

మత్తేపల్లి అంగన్వాడి కార్యకర్త గీతాబాయి



**అగళి,ఆగస్టు 6 మనంన్యూస్:** బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగించాలని బిడ్డ ఎదుగుదలకు ఆ పాలు శ్రీరామ రక్షగా వుంటాయి అని ముత్తేపల్లి అంగన్వాడి కార్యకర్త గీతాబాయి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ముత్తేపల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలులో బాగంగా చిన్నారులు,తల్లులతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అందరినీ సమావేశ పరచి ఆమె మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు ఓ అమృతంలా పనిచేస్తుందని తెలిపారు.బిడ్డ పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలలు పాటు బిడ్డకు తల్లిపాలు పట్టాలన్నారు.నవజాతి శిశువులు సరైన ఎదుగుదల పట్ల తల్లిపాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ప్రస్తుతం ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తల్లిపాల కంటే మెరుగైన ఆహారాన్ని తయారు చేయలేని పరిస్థితి నెలకొంది అని అన్నారు. అందుకే తల్లిపాల విశిష్టతను గర్భవతులు బాలింతలకు తెలిపేందుకు ప్రతి ఏడాది ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడు రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.సమాజంలో చాలామంది తల్లులు బిడ్డలకు తల్లిపాలు పట్టడం లేదని కొంతమంది ఉద్యోగస్తులు, తమ బిజీ లైఫ్ లో కొంతమంది సౌందర్యం తగ్గుతుందని భావనతో అపోహ వంటి కారణాలతో పిల్లలకు డబ్బా పాలను అలవాటు చేస్తున్నారని తెలిపారు.ఈ అలవాటు శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ పరిస్థితులలో శిశువులకు పట్టాల్సిన అవసరం వాటి వల్ల కలిగే ప్రయోజనాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు గీతాబాయి, జయలక్ష్మి,ఏ ఎన్ ఎం వాణి, సి హెచ్ ఓ నేత్రావతి, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి, సహాయకురాలు గర్భవతులు, బాలింతలు,చిన్నారులు, చిన్నారుల తల్లి దండ్రులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జయరాముడు జన్మదిన వేడుకలు



**రాప్తాడు, ఆగస్టు 6,మనంన్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు రాప్తాడు వాల్మీకి జయరాముడు (ఎస్‌జెఆర్ కాంట్రాక్టర్) జన్మదిన వేడుకలను రాప్తాడులోనాయకులుఘనంగానిర్వహించారు.తెదేపాఆధ్వర్యంలో నిరుపేదలకు అండగా ఉండి సాయం చేస్తామని కాంట్రాక్టర్ జయరాముడు తెలిపారు. పూల మాలలతో సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

# బడి రుణం తీర్చుకుందాం

ప్రతినెల ఎక్కువ రోజులు హాజరైన విద్యార్థులకు బహుమతులు - డివైఈవో మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన ఉపాధ్యాయులు




**బెలుగుప్ప ఆగస్టు 6 మనంన్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలుగుప్ప పూర్వ విద్యార్థి, బెలుగుప్ప మండల విద్యాశాఖ అధికారి, ప్రస్తుత గుత్తి డివైఈవో శ్రీ పాటిల్ మల్లారెడ్డి తాను చదువుకున్న పాఠశాల" బడి రుణం" తీర్చుకోవాలని ఉద్దేశంతో గత సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహించినటువంటి విధంగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులను ప్రోత్సహించాలనేటువంటి ఉద్దేశంతో జూలై నెలకు సంబంధించి పాఠశాలకు 6వతరగతి నుండి పదవ తరగతి వరకు ఎక్కువ రోజులు హాజరైనటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తం 55 బహుమతులను ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెల వెంకటప్రసాద్ ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మిగిలిన విద్యార్థులు కూడా ఇప్పుడు బహుమతులు తీసుకున్న విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ఆగస్ట్ నెలలో ప్రతిరోజు పాఠశాలకు 100%హాజరు శాతం ఉన్నటువంటి ఎంతమంది విద్యార్థులకైనా ప్రతినెలా ఈ బహుమతులు అందజేస్తారని ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులకు తెలియజేశారు. బహుమతులు అందజేసినటువంటిశ్రీ మల్లారెడ్డి డివైఈవోకి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ బహుమతి ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీ రుద్రయ్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## వైసీపీకి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరిక

**అగళి,ఆగస్టు 6 మనంన్యూస్ :** అగళి మండల పరిధిలోని ఆర్ జి పల్లి పంచాయతీ లోని అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నాగరాజు బుధవారం వైస్సార్ పార్టీకి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరారు. ఈసందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కండువా కప్పిటీడీపీపార్టీలోకి సాదరంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలో ఆర్ జి పల్లి సర్పంచ్సన్నమ్మరంగప్ప,నాయకులుహకీమ్ సాబ్, సాదరిశివన్న, పాల్గొన్నారు.



# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

### సిడిపివో ధనలక్ష్మి



**పెనుకొండ ఆగస్టు 6 మనం న్యూస్ :** తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష, డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు అని సిడిపిఓ ధనలక్ష్మి తెలిపారు. పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం నందు బుధవారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ... తల్లిపాలే బిడ్డకు అమృతం అని, పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు తాగించాలని , ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,తర్వాత అనుబంధ పోషకాహారం ఇస్తూ తల్లిపాలు కనీసం రెండు సంవత్సరాలు వరకు ఇవ్వాలని, తల్లిపాలు తాగిన పిల్లలలో తెలివితేటలు ఎక్కువగా ఉంటూ, బిడ్డకు పాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని, గర్భవతులు బాలింతలు పౌష్టికాహారం తీసుకొని ప్రశాంత వాతావరణంలో గడపాలన్నారు. అదేవిధంగా పుట్టిన బిడ్డనుండి ఆరు సంవత్సరాల పిల్లలందరికీ ఖచ్చితమైన బరువు, ఎత్తును గుర్తించి పిల్లల యొక్క పౌష్టికాహార లోపాన్ని గుర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పుష్పలత, విజయలక్ష్మి, ప్రాజెక్ట్ స్థాయి అంగన్వాడీ కార్యకర్తలు బావమ్మ, జయమ్మ,మాబున్నిషా తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే ఆర్థికాభివృద్ధి

### తెదేపా కన్వీనర్ కొండప్ప



**రాప్తాడు,ఆగస్టు 6, మనంన్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని తెదేపా కన్వీనర్ కొండప్ప తెలిపారు. బుధవారం హంపాపురంలో 'మీ సమస్య –మా బాధ్యత 'సమావేశం నిర్వ హించారు. కన్వీనర్ మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో రాప్తాడు మండల ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తా మన్నారు. సమావేశంలో స్థానికులు విన్నవించిన సమస్యలను వెంటనే పరి ష్కరించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీని వాసులు, సొసైటీ అధ్యక్షుడు గోపాల్, మార్కెట్ యార్డు వైస్ ప్రెసిడెంట్ కృష్ణయ్య,మాజీ కన్వీనర్ నారాయణస్వామి, రాము, నారాయణస్వామి, ప్రతాప్, మధు, ధనలక్ష్మి, శివ, సూరి నాయకులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం

**చెన్నేకొత్తపల్లి ఆగస్ట్ 6 మనంన్యూస్ :** మండల కేంద్రము నందు ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయములో బుధవారం ప్రపంచ తల్లిపాల వారో త్సవాలు కార్యక్రమం ఐసిడిఎస్, సిడిపిఓ కవితా దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... అంగన్వాడీలు, వైద్య సిబ్బంది, బాలింతలకు సూచిస్తూ తల్లిపాలతో బిడ్డ వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది , బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ముఖ్యం అని సూచించారు.బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపల తల్లిపాలు పట్టడం సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం, తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా ఎదుగుతారని తెలిపారు. పిల్లలు పుట్టిన మొదటి 6 నెలల వరకు శిశువులకు తల్లిపాలే ఆహారంగా ఇవ్వాలి, ఆరు నెలల నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని ఇవ్వాలి, తల్లులు ఎంత ఎక్కువగా తల్లిపాలు శిశువుకు అందిస్తే అంత శ్రేయస్కరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రశాంతి, లతా కిరణ్, కనగానపల్లి , చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాల అంగన్వాడీ టీచర్లు, సహాయకులు , ఎం ఎస్ కె,ఏ ఎన్ ఎం లు, వైద్య సిబ్బంది , గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు అన్ని సేవలు అందించడమే కేంద్రం యొక్క లక్ష్యం

### మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు




**ధర్మవరం ఆగస్టు 6 మనంన్యూస్ :** దివ్యాంగులకు అన్ని సేవలను అందిం చడమే సక్షమ్ దివ్యాంగ సేవ కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశం అని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు గాంధీ నగర్ లో సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కేంద్రంలో యుడిఐడి కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్లకు సంబంధించిన సమాచారం అందిస్తారని కేంద్ర ప్రభుత్వం ద్వారా నెల్లూరు సిఆర్సి ద్వారా అందించబడే ఉపకరణాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ దివ్యాంగ పథకాలపై అవగాహన కల్పించి దరఖాస్తులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దృష్టిలోపం ఉన్నవారికి బ్రెయిలీ పుస్తకములు ఉచితంగా పంపిణీ చేయబడునని తెలిపారు. టెట్టు, సిటీఈటీ, యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ, డీఎస్సీ లాంటి ప్రభుత్వ నోటిఫికేషన్లు దరఖాస్తు చేయించబడునని తెలిపారు. చదు వుకున్న దివ్యాంగ విద్యార్థులకు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ నందు దరఖాస్తు చేయించబడినది తెలిపారు. ఈ విధంగా దివ్యాంగులకు ఎన్నో అవసరమైన సమాచారాన్ని, పోటీ పరీక్షలను, పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఇలాంటి సేవా కేంద్రాలు దివ్యాంగుల ఆత్మవిశ్వాస్వాన్ని పెంపొందించే దిశగా ఒక గొప్ప అడుగు వేయడం అని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్య వాహ శరత్జి, సాక్ష్యం జిల్లా కన్వీనర్ పవన్కుమార్, డాక్టర్ సుబ్బారావు, శైలేంద్ర, సుధాకర్, లలితా తదితరులు పాల్గొన్నారు.



# పలు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన నవోదయ విద్యాలయ విద్యార్థులు




**లేపాక్షి ఆగస్టు 6 మనం న్యూస్ :** లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థులు ఇతర రాష్టలలో జులై 29,30,31 వ తేదీల్లో జరిగిన క్రీడల్లో ప్రతిభ కనభరిచినట్లు తెలిపిన ప్రిన్సిపాల్ నాగరాజు. జవహర్ నవోదయ కేరళలో జరిగిన అండర్ 14 జూడో పోటీల్లో సింధు, హర్షిక,లాస్య,యశాశ్విని, అక్షర, శ్రీవాణి ప్రతిభ కనబరిచిన వీరు ఈ నెలలో భోపాల్ నవోదయ జరుగుబోవు పోటీల్లో పాల్గొంటారు. నవోదయ ఏలూరులో జరిగిన అండర్ 14 క్రికెట్ పోటీలో దర్శిత్ శ్రీ సాయి, అండర్ 17 క్రికెట్ పోటీల్లో హేమలత, వినూత్న,భువనేశ్వరి, ప్రణి ప్రకాష్ ప్రతిభ కనబరిచిన వీరు ఈ నెలలో కురుక్షేత్ర నవోదయ హర్యానా జరగబోయే పోటీల్లో పాల్గొంటారు. గుంటూరులో జరిగిన యోగలో చరణ్ సాయి, నిథిక్,ప్రతిభ కనబరిచిన వీరు ఈ నెలలో గుంటూరు నవోదయ జరగబోయే యోగా పోటీల్లో పాల్గొంటారు. కరీంనగర్ తెలంగాణలో జరిగిన కోకో అండర్ 19 పోటీల్లో సింహాద్రి ప్రతిభ కనబరిచి ఈ నెలలో ఒరిస్సా రాష్ట్రంలో ని కటక్ నవోదయ జరగబోయే పోటీల్లో పాల్గొంటాడు. నవోదయ రంగారెడ్డిలో జరిగిన బాల్ గేమ్స్ క్రీడలో భవ్యశ్రీ పాల్గొని ప్రతిభ కనబరిచి ఈ నెలలో జరిగే నవోదయ రాజ్ కోట్ గుజరాత్ రాష్ట్రంలో జరగబోయే పోటీల్లో పాల్గొంటుంది. నవోదయ విజయనగరంలో జరిగిన బాల్ గేమ్స్ క్రీడలో జయదిపిక పాల్గొని ప్రతిభ కనబరిచి ఈ నెలలో జరిగే నవోదయ పఠన బీహార్ రాష్ట్రంలో జరగబోయే పోటీల్లో పాల్గొంటుంది.నవోదయ కస్టర్గుడ్ లో జరిగిన బాస్కెట్ బాల్ క్రీడలో జూతీశ్ పాల్గొని ప్రతిభ కనబరిచి ఈ నెలలో జరిగే గుణ నవోదయ విద్యాలయ మధ్యప్రదేశ్రాష్ట్రంలో జరగబోయే పోటీల్లో పాల్గొంటాడు. పలు క్రీడల్లో ప్రతిభ కనబరిచినందుకు ప్రిన్సిపాల్ నాగరాజు విద్యాలయ సిబ్బంది క్రీడాకారులను అభినందించారు. క్రీడల్లో తమ విద్యాలయ విద్యార్థులు ప్రతిభ కనబరుచుటలో ముఖ్యభూమిక పోషించిన ఉపాధ్యాయులు వివేకానంద, వేదవతి, షేక్ అష్రాఫ్ అలీ లను ప్రిన్సిపాల్ ప్రశంసించారు.

# కుండపోత వర్షం...రాకపోకలకు అంతరాయం

**బొమ్మనహల్ ఆగస్టు 6 మనం న్యూస్ :** పలుచోట్ల భారీ వర్షం కురవడంతో మండలంలోని ఉద్దేహాల్ గ్రామ సమీపానగల హగరి నది వంతెనపై రెండు అడుగుల మేర ఉధృతంగా నీరు ప్రవహిస్తోంది.దీంతో కళ్యాణదుర్గం, కనేకల్ వయా బళ్ళారి పట్టణాలకు ప్రధాన రహదారి కావడంతో ఎక్కడికక్కడ రాకపోకలు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో స్కూటిస్టులు, పాదాచారులు, బస్సు ల్లో ప్రయాణించే ప్రయాణికులు వారి గమ్యానికి చేరుకోవడానికి ఆస్కారం లేకపోవడంతో ఏమి దిక్కు తోచని స్థితిలో ప్రయాణికులు ఉండి పోయారు.అవంతల మీదుగా ప్రధాన పట్టణాలకు జిల్లా కేంద్రా లకు చేరాల ంటేఆవం తినకుండా ప్రయా ణించా ల్సిందే కానీ ప్రభు త్వాలు మారిన ఆ వంతెన కాస్త ఎత్తు మీదుగా నిర్మించకపోవడం పట్లనే వర్షం కురిసిన ప్రతిసారి ప్రజలు వారి వారి గమ్యాలకు చేరుకునేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు మండిపడుతు న్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికా రులు ప్రభుత్వం దృష్టికి తీ



సుకెళ్లి వంతెనను ఎత్తుగా నిర్మించిభవిష్యత్తులో ప్రయాణికులకు ఇబ్బంది కరంగా లేకుండా వారి గమ్యాలకు సురక్షితంగా చేరుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకు బలంగా వివరిద్దాం

### – వైసీపీ పట్టణ అధ్యక్షుడు బోయ సతీష్ కుమార్

**మడకశిర,ఆగస్టు 06,మనంన్యూస్:** ఎన్నికల్లో ఎన్నో హామీలను కురి పించి,తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసాలను జగనన్న సైనికులు ప్రజల్లోకి తీసుకెళ్లి బలంగా వినిపిద్దామని వైసీపీ మడకశిర పట్టణ అధ్యక్షుడు బోయ సతీష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి మడకశిర పట్టణ పరిశీలకురాలు భారతి రెడ్డి దేశయ్ హాజరయ్యారు.మడకశిర పట్టణంలోని 18,19,20 వార్డులలో బుధవా రం వైసీపీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్బంగా బోయ సతీష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలను కురిపించి ప్రజలను నమ్మించి తీరా అధికారంలోకి వస్తూనే హామీలను గాలికి వదిలేసి గందరగోళం పాలన సాగిస్తున్నారని అయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి, వైసీపీ వ్యస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు పట్టణాల్లో,గ్రామాల్లో జగనన్న సైనికులు నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన



లభిస్తుంద న్నారు.ప్రజావ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్న కూటమి పాలన విధానాలకు వ్యతిరేఖంగా ప్రజలతో మమేకమై ప్రభుత్వంపై మరో పోరాటం చేసేందుకు జగనన్న ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని అయన వివరిం చారు. కూటమి నాయకుల తాటాకు చెప్పుళ్లకు జగనన్న సైనికులు భయపడే ప్రసక్తే లేదన్నారు.ఈ సందర్బంగా క్యూఆర్ కోడ్ ఫ్లెక్సీని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ ఇంచార్జి రామచంద్ర రెడ్డి,నాయకులు ఓం కుమార్,సైఫుల్లా, ఫకృద్దీన్, అంజలి,గోపి,మారుతి ,ప్రసాద్,నాగేంద్ర, దొడ్డమా ళప్ప,మణి,నవీన్ తదితరులు,జగనన్న సైనికులు,ప్రజలు పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డల ఆరోగ్యంగా పెరుగుదలకు శ్రీరామరక్ష

బాల్య వివాహాలవల్ల ఎన్నో అనర్థాలు – అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో సీడీపీఓ నాగమల్లేశ్వరి



**రొళ్ల,ఆగస్టు 06,మనంన్యూస్:** తల్లి పాలు బిడ్డ ఆరోగ్యాంగా పెరుగుదలకు శ్రీరామరక్షనని ఐ సిడిఎస్ మడకశిర ప్రాజెక్ట్ సీడీపీఓ నాగామల్లేశ్వరి తెలిపారు. మండల కేంద్రమైన రొళ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనం నందు బుధవారం అంతర్జాతీయ తల్లి పాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహసీల్దార్ షేక్షవలీ,ప్రభుత్వ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బాలప్రణీతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ అంతర్జాతీయ తల్లి పాలు వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో వారం రోజులు పాటు బాలింతలకు తల్లి పాలు శ్రేష్ఠత గురించి స్పష్టంగా వివరిస్తూ ప్రజల్లో చైతన్య పర్చడం జరిగిందన్నారు.చిన్న పిల్లల డాక్టర్ మాట్లాడుతూ తల్లీ ముర్రు పాలు పట్టడం పిల్లల ఆరోగ్యంనకు ఎంతగానో దోహద పడుతుందని,తల్లీ పాలు వల్ల తల్లీ బిడ్డలు ఆరోగ్య వంతంగా,పిల్లల పెరుగుదల కారణాలను డాక్టర్ బాగా అర్థమయ్యేలా వివరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల కలిగే అనార్తలు,కష్ట నష్టాలు పట్ల స్పష్టంగా వివరించారు.బాల్య వివాహాలు చేసుకోవడం, ప్రోత్సహించడం నేరమన్నారు. ప్రభుత్వం బాల్య వివాహాలు నిర్మూలనకు ఎన్నో చర్యలు చేపట్టిన విషయం తెల్సిందేనన్నారు.బాల్య వివాహాలు నిర్మూలనకు అంగన్వాడీలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.తల్లీ పాలు శ్రేష్ఠత,బాల్య వివాహాలు నిర్మూలన రెండింటి ని ప్రజల్లో చైతన్య పర్చే బాధ్యత అంగన్వాడీలదే నన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సుపర్ వైజర్ లీలావతి,మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు,బాలింతలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.బాల్య వివాహాలు చేయడం వలన తల్లి బిడ్డలు అనారోగ్యాల బారిన పడటమే





కాక ఎన్నో అనర్థాలు సంభవిస్తాయని ,పుట్టపర్తి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత పేర్కొన్నారు. మండల పరిధిలోని యనమలపల్లి, కోవెలగుట్టపల్లి అంగన్వాడి కేంద్రాల్లో, తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లు లతో సమావేశం నిర్వహించారు .మీ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత బాల్య వివాహాల వలన సంభవించే అనర్థాలు గురించి వివరించారు. అనంతరం ఎనమలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషా డే సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతగురించివివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగార్జున, సూపర్వైజర్ చంద్రకళ ,సూపర్వైజర్ రమణ, సిహెచ్ఓ శివరాం, ఏఎన్ఎంలుపరిమళా,సరస్వతి, అనురాధ ,మండల పరిధిలోని ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు సులోచన, సుజాత ,జ్యోతి ,లక్ష్మి, రామేశ్వరి, శైలజ ,గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు సన్మానం



**హిందూపురం ఆగస్టు 06 (మనంన్యూస్) :** హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు ఉన్నత పదోన్నతి పొందిన సందర్భంగా సనాతన హిందూ ధర్మ పరిరక్షకులు చారుకీర్తి ఆద్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానము జరిగింది.గోరక్షక సభ్యులు ప్రకాష్,వెంకటేశ మున్సిపల్ కమిషనర్ ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## జీవీవీ నగర కమిటీ అధ్యక్షునిగా ప్రసాద్ రెడ్డి

**అనంతపురం, ఆగస్టు 06,మనంన్యూస్ :** జన విజ్ఞాన వేదిక అనంతపురం నగరానికి సంబంధించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. జీవీవీ నగర శాఖ అధ్యక్షునిగా కె.ఎన్.ఎస్ ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాకే. తిరుపాల్ లు ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్ నేతృత్వంలో నగర శాఖ కమిటీ ని ఎంపిక చేసినట్లు ఎన్నికల పరిశీలకులు సాకే భాస్కర్ తెలిపారు.మొత్తం25మందిసభ్యులతోఈనూతనకమిటీ ఎన్నిక అయిందన్నారు. వీరిలో కోశాధికారిగా ఎం.రామిరెడ్డి ఎన్నికైనట్లు తెలిపారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా డాక్టర్ పి.ప్రసూన, ఎస్.గాంగేనాయక్, అర్జున్ నాయక్, కె.వీరరాజు,జి.ముత్యాలన్నకార్యదర్శులుగావై.రామకృష్ణ,ఎ.ప్రసాద్, కె.నాగరత్నమ్మ, ఎం.శశికళ కె.తిప్పేస్వామి లతోపాటు 10 మంది కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో అనంతపురం నగరంలో జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలు కమిటీ సమావేశాలుక్రమం తప్పకుండా నిర్వహిస్తూ, విద్యాసంస్థల్లో బలోపేతం చేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని డాక్టర్ ఎం.గేయానంద్ పిలుపునిచ్చారు.





# శాసనమండలి సభ్యులు రమేష్ యాదవ్‌పై దాడి హేయమైన చర్య

వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నవీన్ కుమార్

**అనంతపురం, ఆగస్టు 6 మనం న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు రమేష్ యాదవ్‌పై టీడీపీ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ దాడి రమేష్ యాదవ్ మీద జరిగిన దాడి మాత్రమే కాదని, రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల మీద జరిగిన దాడిగా పరిగణిస్తున్నామన్నారు. రాష్టంలో ప్రజాస్వామ్యం లేదన్నారు. నారా వారి రెడ్‌బుక్ రాజ్యం నడుస్తోందన్నారు. వైసీపీ బీసీలకు పెద్దపీట వేస్తూ.. బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి రమేష్ యాదవ్‌ను గుర్తించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తిపై దాడిని రాష్ట్రంలోని అన్ని వర్గాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా, ఆరాచక పద్ధతిలోగెలుపొందాలని చూస్తున్నారన్నారు. డబ్బు, మద్యం, విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్నారన్నారు. టీడీసీగుండాలుఎన్నికుట్రలు చేసినా.. అంతిమంగా పులివెందుల జెడ్పీటీసీ వైసీపీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రమేష్ యాదవ్‌పై జరిగిన



ఘటనకు ఈసీ వెంటనే స్పందించి.. దాడి చేసిన టీడీపీ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దేవేంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు కాలేదు...

బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ అహ్మాద్



**నల్లచెరువు ఆగస్ట్ 06 మనంన్యూస్ :** మండల పరిధిలోని తలమర్ల వాండ్ల పల్లి గ్రామ పంచాయతీ, ఉప్పార్లపల్లి గ్రామంలో బుధవారం నల్లచెరువు మండల వైకాపా కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి వైకాపా రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన చంద్రబాబు షూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి నియోజకవర్గం వైకాపా సమన్వయ కర్త బి ఎస్ మక్బూల్ అహమ్మద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రజలు ఆయనకు పూలమాలలతో డప్పు వైద్యాలతో ఘనస్వాగతం పలికారు.మొదట వైకాపా తలపెట్టిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూ ఆర్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటిని తిరుగుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించారు. ఈ సందర్భంగా సమన్వయ కర్త బి ఎస్ మక్బూల్ అహమ్మద్ మాట్లాడుతూ చంద్రబాబు అంటే కరువు అని రాష్ట్ర ప్రజలు కరువుకు ఓటేసారన్నారు.చంద్రబాబు అధికారంలో ఉంటే వర్షాలు రావని రాష్ట్ర వ్యాప్తంగా త్రాగడానికి నీళ్లు కూడా ఉండవన్నారు.గత ప్రభుత్వం 5 ఏళ్లలో 3లక్షల 50 వేల కోట్లు బకాయిలు చేస్తే కూటమి ప్రభుత్వం సంవత్సరం రెండు నెలల వ్యవది లో 2 లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు.కనీసం తనిచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏ ఒక్క పథకం సక్రమంగా అమలు చేయకుండానే ఇంత భారి మొత్తంలో అప్పు చేసి ఎవరికి న్యాయం చేశారని ప్రశ్నించారు.వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు 45 ఏళ్ళ నుండి 60 ఏళ్ళు ఉన్న మహిళకు ప్రతి ఏడాది రూ.18750 ఇచ్చాడాని,మహిళా సంఘాలకు రూ. 25000 కోట్ల రూపాయలను ఆసరా కార్యక్రమం ద్వారా ప్రతి మహిళా సభ్యురాలి ఖాతాలో జమచేశారన్నారు.అమ్మఒడి కార్యక్రమం ద్వారా సుమారు 46 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలలో ఏడాదికి రూ.15000 చొప్పున వేసాడన్నారు.రానున్న రోజులలో కూటమి ప్రభుత్వం ఇలానే పాలన కొనసాగిస్తే 2027 లోగాని 2029 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వంను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.అనంతరం మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ కూటమి పార్టీ 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీ ఇచ్చాడని,కానీ కూటమి పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది అయినా ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు.త్వరలో మండల వ్యాప్తంగా ఉన్న అసంతృప్తి నాయకులను కలుపుకొని మండల వ్యాప్తంగా నాయకులందరూ ఒక తాటిపై నడిచి నియోజకవర్గ సమన్వయ కర్త బి ఎస్ మక్బూల్ అహమ్మద్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. మైనారిటీ నాయకులు నజీర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి ఇప్పుడు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలంటే రాష్ట్రాన్నిఅమ్మాలని టిడిపి రాష్ట్ర మంత్రి అచ్చేన్ నాయుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నార పాలనలోనే ప్రజలలో తీవ్ర వ్యతిరేకత మూట కట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి మండల టౌన్ కన్వీనర్ బాబ్ జాన్, తనకల్లు మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి, ఆలయకమిటి మాజీ చైర్మన్ ఆనంద రెడ్డి,ఎంపిటిసి రమణారెడ్డి,మాజీ సర్పంచ్ లు నరసిం హారెడ్డి,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణ,మాజీ సింగల్ విండో డైరెక్టర్ అదిమూర్తి,తలమర్లవాండ్ల పల్లి గ్రామ కన్వీనర్ మంజునాథ నాయుడు,చిన్నపల్లోళ్లపల్లి బిసి మండల కన్వీనర్ హరి,ఉప్పార్ల పల్లి మాధవరెడ్డి, ఉప్పార్లపల్లి భావాఖాన్,సర్పంచ్ కృష్ణారెడ్డి,వైసీపీ పార్టీ రైతు సంఘ విభాగ సభ్యులు సూర్యశేఖర్ రెడ్డి, బందారుపల్లి శ్రీనివాసులు,లక్ష్మీపతి,వైసీపీ పార్టీ మండల యూత్ కన్వీనర్ మన్సూర్,ఎస్టీ సెల్ కాన్స్టెన్సీ కన్వీనర్ హైటేక్ రమణ,ట్రేడ్ యూనియన్ కన్వీనర్ వేమయ్య, నల్లచెరువు మండల వైస్ ప్రెసిడెంట్ లు సోమిరెడ్డి,రఫీ ,ఉప్పార్ల పల్లి షేక్షా వలి,గ్రామ కన్వీనర్ జేసిబి సూర్యశేఖర్ రెడ్డి,మండల సెక్రటరీ కృష్ణమూర్తి, ఎంపిటిసి నరసింహ రెడ్డి, కొత్తపల్లి గ్రామ కన్వీనర్ వీరారెడ్డి, సిద్ధారెడ్డి,మండల జనరల్ సెక్రటరీపతి,సలీం,ఆదినారాయణ,సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,లోక్ నాథ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,గోపాల్ రెడ్డి,జయ చంద్రారెడ్డి,సహదేవరెడ్డి, పులిమి వాండ్లపల్లి చంద్రమోహన్ రెడ్డి,జిలాన్, మహి,శ్రీపతి, తాజుద్దీన్, కరీం,బాలేపల్లి తాండ బాలు జాబి,ఖాదర్ వలి,అశ్రఫ్, ఖలీం,ఇర్ఫాన్,వైసీపీ నాయకులు మరియు వైసీపీ పార్టీ కార్యకర్తలు,వైసీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజలు తమ మూగజీవాధులతో అప్రమత్తంతో జాగ్రత్తగా ఉండాలి

**– వాతావరణంలో భారీ మార్పులు పిడుగులతో పాటు వర్షాలు**

**– తహసీల్దార్ లక్ష్మీనరసింహం**



**అమరాపురం,ఆగస్టు 06,మననంన్యూస్ :** ప్రస్తుతం వాతావరణంలో భారీ మార్పులు కారణంగా పిడుగులతో పాటు భారీ వర్షాలు కారణంగా మండలం లోని ప్రజలు తమ పిల్లలు, మూగజీవధులతో అప్రమత్తంతో చాల జాగ్రత్తగా ఉండాలని అమరాపురం తహసీల్దార్ లక్ష్మీనరసింహం తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశాలమేరకు గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేసే దానిలో భాగంగా గ్రామాల్లో దండోరా వేయించడం జరి గిందన్నారు. వాతా వరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో ఉరుము లతో,మెరుపులతో పిడుగులు వర్షం కురిసే అవకాశం ఉన్నందున జనజీవనమునకు,పాడి పశువులు,ఇతరాత్ర మూగ జీవాదులకు భంగం కలిగే అవకాశం ఉన్నందున వర్షం పడుతున్న సమయంలో ప్రజలు,పిల్లలు,తమ మూగజీవధులు చెట్లు క్రింద ఉండకూడదన్నారు.అదేవిందంగా పిల్లలు, మనుషులు,మూగజీవాదులు కరెంట్ స్తంబాలను తాకరాదన్నారు. సాయంకాల సమయంలో ఎంత తొందరగా తమ నివాసాలను చేరుకుంటే అంతా మంచిదని,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,వృద్దులు తదితర వారు పూరిళు ్ల, మట్టి మిద్దెఇళ్లల్లో ఉండరాధన్నారు.గ్రామాల్లో సరక్షిత ప్రదేశాల్లో ఉండాల్సిందిగా తహసీల్దార్ లక్ష్మీనరసింహం తెలిపారు.

# అన్న కుటుంబమని చూడకుండా అంతమొందించాలని చూస్తున్నారు

**సమావేశంలో వాపోయిన బాధితురాలు**



**అనంతపురం క్రైమ్ ఆగస్టు 6 మనంన్యూస్ :** కుటుంబ ఆస్తి హక్కులో భాగంగా ఇవ్వాల్సి వస్తుందని అన్న కుటుంబం పై హత్యాయత్నానికి పాల్పడు తున్నారని గుత్తికి ఆర్ఎస్ రోడ్డు కు చెందిన మహిళ బుధవారం మీడియాతో ఆరోపించింది. ఈ సందర్భంగా బాధితురాలు సరస్వతి మాట్లాడుతూ.. తన భర్త అనారోగ్యంతో మంచం పడగా, అన్న అనారోగ్యంపై కనీసం సానుభూతి చూపకపోగా, అన్న భార్య కుటుంబాన్ని అంతమొందిస్తే వారి భాగానికి వచ్చే ఆస్తి కూడా మాకే అధికంగా కలిసొస్తుంది అని, మా అన్న కుటుంబానికి దిక్కు ఎవరూ లేరని మాపై కుట్రపల్లి వేట కొడవళ్లతో హత్యాయత్నానికి పాల్పడు తున్నారని బాధితురాలు మీడియాతో గగ్గోలు పెట్టారు. ప్రజాస్వామ్యంలో యదేచ్ఛగా దాడులు దౌర్జన్యాలు చేస్తూ హక్కులను కాలరాస్తున్నారు అని, అటువంటి వారిపైన, మాపై దాడికి పాల్పడుతున్న మా భర్త సోదరుల పై క్రిమినల్ చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు.

# గోరంట్లలో ఈ నెల 10న రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం



**గోరంట్ల ఆగస్ట్ 6 మనంన్యూస్:** హిందూపురం ఆబాద్ పేట గురునాథ థియేటర్ దగ్గర ఉన్న శ్రీ సుధ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ మరియు ఫెర్టిలిటి సెంటర్ డాక్టర్ వై అనూష రెడ్డి ( ప్రసూతి మరియు స్త్రీల వైద్య నిపుణురాలు ) మరియు డాక్టర్ పి. మిథిలేష్ రెడ్డి ఎమ్మెస్ జనరల్ మరియు లాపరోస్కాపిక్ సర్జన్ ఈ ఎన్.టి. సర్జన్ వారిచే బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠ శాలలో ఉచిత గుండె వైద్య శిబిరం ఈనెల 10వ తేదీ అనగా ఆదివారం 10 గంటల నుండి రెండు గంటల వరకు ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఛాతిలో నొప్పి, గుండెనొప్పి నడిస్తే ఆయాసం, గుండెల్లో మంట మారడం, కాళ్ల వాపులు,చేతులు మరియు కాళ్ల వేలు నల్లగా,చిన్నపిల్లల గుండె సమస్యలు,ఆయాసం గుండె దడదడ,చెమటలు పట్టడం పరీక్షలు మెడికల్ క్యాంపస్ లో మాత్రమే జరుగుతాయి. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, టిడిపి నాయకులు నిమ్మల శ్రీధర్ తెలిపారు

# బూదిలి సహకార సంఘం అభివృద్ధే ధ్యేయం

**– సింగిల్ విండో అధ్యక్షుడిగా శంకర్ రెడ్డి (టిడిపి) – సహకార సంఘ డైరెక్టర్లుగా జనసేన నవీన్ కుమార్, కుల్లాయప్ప (టిడిపి) ప్రమాణ స్వీకారం**



**గోరంట్ల ఆగస్టు 6 మనంన్యూస్ :** బూదిలి సహకార సంఘం అభివృద్దే లక్ష్యంగా సభ్యులతో కలిసి కృషి చేస్తానని సంఘం అధ్యక్షుడు రామన్నపల్లి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆశీస్సులతో గోరంట్ల మండలం సహకార సంఘంలో ఇటీవల ఐదు డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు ఏకగ్రీవమైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బుధవా రం బూదిలి సహకార సంఘం ప్రధాన కార్యాలయ ఆవరణలో సహకార సంఘం ఎస్‌డిఎల్‌సిఓ నారాయణమూర్తి నాయక్ సమక్షంలో అధ్య క్షులుగా రామన్నపల్లి శంకర్ రెడ్డి (తెలుగుదేశం ) సింగల్ విండో డైరెక్టర్‌గా నవీన్ కుమార్ (జనసేన) గొల్లపల్లి కుల్లాయప్ప ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు అలాగే మాకు సహకరి ంచిన గోరంట్ల మండలం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని కూటమి నాయకులం దరూ వారికి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతరం సహకార సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత కాశీ విశ్వనాథరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు.అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో శంకర్ రెడ్డి మాట్లాడుతూ సభ్యులు సమష్టి నిర్ణయాలతో సహకార సంఘం అభివృద్ధికితోడ్పాటునందించాలని,సహకార సం ఘం చేపడుతున్న లావాదేవీలపై కొనసాగు తున్న తీరుపైఎప్పటికప్పుడుసభ్యుల సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లుతెలిపారు.బూదిలి సహకార సంఘ బలోపేతానికి సభ్యులు మరింత కృషి చేయాల న్నారు.తనపైనమ్మకంతోసంఘం అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర మంత్రి సవితమ్మకు పదవి రావడానికి సహకరిం చినమండల కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ గుప్తా బాలకృష్ణ చౌదరి



మాజీ కన్వీనర్ సోమశేఖర్ , జనసేన కన్వీనర్ సంతోష్ కుమార్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, సర్పంచ్ సరోజ నాగే నాయక్ ,యువ నాయకుడు నిమ్మల శ్రీధర్ , సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, గోపాల్ రెడ్డి, వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి సుబ్బారెడ్డి, సర్పంచ్ అశ్వర్థ రెడ్డి, పచ్చా అశోక్ ,అజంతుల్లా, వేణుగోపాల్, జయరాం, శ్రీనివాస్ నాయక్, వాల్మీకి సోమశేఖర్,స్థానిక నాయకులు ప్రభు శంకర్ కుమార్, ఎంపీటీసీ విడిగా మంజునాథ్, గంధంబాలాజీ ,బ్రహ్మాచారి ,ఈడిగ రవి, ఈడిగ కుమార్, లక్ష్మీపతి, వెంకటేశు లు, భూపాల్ రెడ్డి ,ఈడిగ విక్రమ్ గౌడ్, కాగానపల్లి వెంకటేష్ ,రామచంద్ర, ఈడిగ విక్రమ్ గౌడ్, అనిల్ కుమార్ యాదవ్, గంధం శ్రీరాములు, గంధం చంద్ర, రామచంద్ర ,భరకత్, హుస్సేన్ ,కాగానిపల్లి వెంకటేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్, ఈశ్వర్, ఓబుల్ రెడ్డి, షేక్ షబ్బీర్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఏమార్చి.. నగలు కాజేసి : బంగారం మాయం చేసిన మోసగాళ్ళు



**డి. హీరెహాల్ ఆగష్టు 6 మనం న్యూస్ :** ఆంజనేయను ఏ మార్చి బంగారం మాయం చేసిన మోసగాళ్లు. ఈ ఘటన పాత హడగలి సమీపంలో జరిగినట్టు స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా రాంపూర్ పట్టణానికి చెందిన ఆంజనేయ వయసు 56 సంవత్సరాలు ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తూన్నాడు. నేడు అనగా బుధవారం ఉదయం 9.30 గంటల సమయంలో టూ వీలర్ వాహనం మీదుగా మండలంలోని పాత హడగలి వద్ద రోడ్డు మీదుగా రాయదుర్గంకు వెళుతుండగా, ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్ మీదుగా వచ్చి దొంగతనాలు జరుగుతున్నాయి. కావునమీ వద్ద ఉన్న గోల్డ్ ను పేపర్లో పెట్టుకోండి అని చెప్పగా, ఆంజనేయులు అందుకు అంగీకరించి మెడలోని గోల్డ్ చైన్, రెండు ఉంగరాలు తీసి పేపర్లో చుట్టి బైక్ లోనే ముందర పెట్టించినారని, ఆంజనేయులు కొంత దూరం వెళ్లి గోల్డ్ చూసుకోగా, అందులో చిన్న చిన్న రాళ్లు ఉండినాయని, మొత్తం 3 తులాల బంగారం మోసపోయానని ఆంజనేయులు పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్టు తెలిపారు.

# గ్రామాలలో పర్యటించి చట్టాలపైన అవగాహన : ఎస్సై ప్రదీప్ రాజు

**ఆమడగూరు ఆగస్టు 6 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా అమడగూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎస్సై ప్రదీప్ రాజ్ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ గ్రామాలలో కర్ణాటక మద్యం అమ్మకాలు,ముఖ్యంగా బాల్య వివాహాలు,లాంటి వాటికి చిన్నారులు, మరియు వారి తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని, చిన్నపిల్లలు వారి తల్లిదండ్రుల క్రమశిక్షణలో పెరగాలని ఎస్ఐ సూచించారు ఎవరైనా గ్రామాలలో అత్యాచారా లకు పాల్పడి, అతిక్రమించి స్త్రీల పట్ల కించపరిచే విధంగా మాట్లాడే వారి కుటుంబాలను చట్టరీత్యా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,ముఖ్యంగా కర్ణాటక మద్యం విక్రయం, సరఫరా, అమ్మకాలు లాంటి వాటిపై ప్రత్యేక నిగా పెడుతున్నామని ఎస్ఐ తెలియజేయడం



జరిగింది. అదేవిధంగా రైతుల పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా గుంపులు, గుంపులుగా టార్చ్ లైట్ లతో వెళ్లాలని మరియు ఎవరైనా అనుమానాస్పదంగా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రదీప్ రాజుతోపాటు స్టేషన్ సిబ్బంది మరియు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగినది.

# హళ్ళికెరలో బాబు ష్యూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమం

**అగళి, ఆగస్టు 6 మనంన్యూస్:** మండల పరిధి లోని హళ్ళికెర,రావుడి పంచాయతీలలో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో బుధవారం మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, పంచాయతీ సర్పంచ్ ముద్దరాజు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి రంగేగౌడ్ అగళి మండల అబ్జర్వర్ సాయి లీలా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో అప్పటి తెదేపా అధ్యక్షుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంవత్సరం పాలన పూర్తి చేసుకుని నెల రోజులు గడిచినా ఆర్భాటమే తప్ప పథకాలు పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అరకొరగా అమలు చేస్తున్నా రన్నారు. గతంలో ఏ పథకాలు వచ్చేవి?ఏఏ పథకాలు అందు తున్నాయి? తదితరవాటిని ఇంటింటికివెళ్ళి ప్రజలకు వివరించడానికి కమిటీలతో ప్రణాళికలు తయారు చేస్తున్నారు.గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని కానీ ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయిందని బాబు సురిటీ మోసానికి గ్యారెంటీ అని నినాదాలతో తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ



కుమార్, మండల కన్వీనర్ స్టుడియో శ్రీనివాస్,మాజీ మండల కన్వీనర్ మహేంద్ర, మండల పరి శీలకులు సాయిలీల, కంబదపల్లి నాగేంద్ర,ఎంపిటిసి మంజుల సతీష్, విమలసదానందారాధ్య, సర్పంచులు ముద్దరాజు, బసవరాజు, సుజాత రామన్న, నాగరాజు, గంగాధర,రామచంద్రప్ప, గంటెనాగ రాజు, పంచాయతీల ఇన్చార్జ్ కెంకెర తిమ్మరాయప్ప,వినయ్,పాండువైకాపా శ్రేణులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

